సూర్య 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 08, ఫిబ్రవరి 2025 పేజీలు - 8

# ప్రతి సోమవారం డయల్ యువర్ సైబర్ నేస్తం



## జిల్లా ఎస్పి శరత్ చంద్రపవార్ ఐపీఎస్

నల్గొండ జిల్లా బ్యూరో

ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా సైబర్ క్రైమ్ సంబంధించిన సమస్యల సందేహాలు తెలుసుకొనుటకు డయల్ యువర్ సైబర్ నేస్తం అనే కార్యక్రమం ద్వారా ప్రతి సోమవారం ఉదయం 11.00 గంటల నుంచి 2.00 గంటల వరకు నిర్వహించబడుతుందని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితుల సమస్యల పరిష్కార మార్గాలు తెలుసుకొనుటకు ఫోన్ నంబర్ 8712658079కి చేయగలరని తెలిపారు.







శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా చెరువుగట్టు దేవాలయంలో మూడవరోజు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 5 గంటలకు స్వామివారికి అగ్నిగుండాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలి

## ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జె.శ్రీనివాస్

ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్, వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జె.శ్రీనివాస్ కోరారు. శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలోని ఉదయాదీత్య భవన్లో వరంగల్- ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ, సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం జారీ చేసిన పిఓ హ్యాండ్ బుక్ ను బాగా చదవాలని చెప్పారు. పిఓ, ఏపీవో, మైక్రో అబ్జర్వర్లు వారికి కేటాయించిన విధుల ప్రకారం పోలింగ్ నిర్వహించాలన్నారు. పీవో పోలింగ్ కేంద్రంలో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రదర్శింప చేయడం, అభ్యర్థుల ఏజెంట్ల జాబితా పరిశీలన, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారం ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం వంటి అన్ని అంశాల పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అంతేకాక బ్యాలెట్ బాక్సులు ముందే తనిఖీ చేసుకోవాలని, పోలింగ్కు ముందే ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లు తెరిచి చూపించాలని, అప్పుడే ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు వారికి తెలుస్తుందని అన్నారు. డిక్లరేషన్ అలాగే పోల్ ప్రారంభం వంటి వాటి పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో శాంతిభద్రతలు, అలాగే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబడే వారి వివరాలు అన్నింటి పట్ల పిఓఏపిఓలు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాధాన్యత క్రమంలో ఓటర్లు ఓటు వేయవలసి ఉంటుందని, ఇందుకు ఎన్నికల కమిషన్ అంగీకరించిన వైలెట్ కలర్ స్కెచ్ పెన్ మాత్రమే వాడాలని ఈ విషయం ముందే ఓటర్లకు తెలియజేయాలని చెప్పారు. ఎన్నికలలో ఫారం -16 అత్యంత కీలకమని అన్నారు. బ్యాలెట్ పేపర్కు సంబంధించి ఎలాంటి పొరపాట్లు లేకుండా తీసుకున్న బ్యాలెట్లు, ఓటింగ్ తర్వాత అప్పజెప్పే బ్యాలెట్ పేపర్ల విషయంలో తేడాలు లేకుండా చూసుకోవాలని, వినియోగించిన బ్యాలెట్లను సైతం సీరియల్ నంబర్తో సహా వేసుకొని సమర్పించాలన్నారు. ఎన్నికలలో పిఓ డైరీ అత్యంత కీలకమని



# మాతా శిశు మరణాలను తగ్గించడాన్ని సవాల్గా తీసుకోవాలి



## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లా బ్యూరో

మాతా శిశుమరణాలను తగ్గించడాన్ని సవాల్గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఆశ కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించి అన్ని రంగాలలో మనిషి ముందుకెళుతున్నప్పటికీ అవగాహన లోపం, మూఢనమ్మకాల కారణంగా ఇంకా అక్కడక్కడ గ్రామీణ ప్రాంతాలలో ప్రసవం సందర్భంగా,ప్రసవానంతరం మాతా, శిశు మరణాలు సంభవించడం బాధాకరమని అన్నారు. ఇకపై జిల్లాలో ఎలాంటి మాతా శిశు మరణాలు సంభవించకుండా చూడాల్సిన అవసరం ఉందని, ఈ విషయాన్ని ప్రభుత్వ వైద్యులు, ఆశా కార్యకర్తలు సవాలుగా తీసుకోవాలని చెప్పారు. ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,గ్రామాల పరిధిలో ఒక్క మాతా శిశు మరణం సంభవించకూడదన్న లక్ష్యంతో పనిచేస్తే మాత శిశు మరణాలు తగ్గిపోతాయన్నారు. గత రెండు నెలలతో పోలిస్తే జిల్లాలో మాత, శిశు మరణాల సంఖ్య తగ్గిందని, ఇందుకుగాను ఆమె వైద్య అధికారులు, ఆశ కార్యకర్తలను అభినందిస్తూ మాత శిశు మరణాలు లేని జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చి దిద్దాలని ఆమె కోరారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా అన్ని ఏరియా ఆస్పత్రులు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. మాతా శిశు మరణాలు తగ్గించేందుకు గ్రామీణ ప్రాంత మహిళలు, ప్రత్యేకించి గర్భిణీ స్త్రీలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పౌష్టికాహారం తీసుకోవడం, సరైన సమయానికి వైద్య పరీక్షలు చేయించుకుని పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా పుట్టే విధంగా చూడడంతో పాటు,

మిగతా 2లో

# తెలంగాణను అప్పుల కుప్ప చేసింది బిఆర్ఎస్

## రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

సూర్యాపేట, మేజర్న్యూస్ : మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని లక్షల కోట్ల రూపాయలు అప్పు తెచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్కు, బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి యద్దేవా చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ముందుందని స్పష్టం చేశారు. ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని కోలుకోలేని

మిగతా 2లో



# తెలంగాణను అప్పుల కుప్ప చేసింది బిఆర్ఎస్

(మొదటిపేజీ తరువాయి)

విధంగా నాశనం చేశారని ఆరోపించారు. కేసీఆర్ అసమర్థపాలన వలన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సర కాలంలో అనేక హామీలను అమలు చేసిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10లక్షల వరకు పెంపు వంటి పథకాలు అమలు చేసి ప్రజారంజకంగా ప్రజాపాలన నడుస్తుందన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో 55వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారని వివరించారు. కులగణన ఆర్థిక సామాజిక సర్వేను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహించిందని కొనియాడారు. బీసీల జనాభాను, వారి ఆర్థిక స్థితిగతులను సర్వే చేయడం ద్వారా వారికి రాజ్యాంగ ఫలాలు అందడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ తీసుకుని ముందడుగు వేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల కులగణన, ఆర్థిక సర్వేను చేపట్టి సంక్షేమ ఫలాలు, అభివృద్ధి అట్టడుగు వర్గాల ప్రజలకు చేరే విధంగా పనిచేస్తుందని వెల్లడించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలను ప్రారంభించిందన్నారు. నూతనంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతుబరోసా, ఆత్మీయ బరోసా పథకాలు ప్రారంభించారని వివరించారు. ఎకరం పొలం ఉన్న రైతులకు రైతుబరోసా డబ్బులు వారి బ్యాంక్ ఖాతాలలో జమ అయినా యని చెప్పారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జగదీష్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకాదని విమర్శలు చేయడాన్ని తప్పుపట్టారు. బిఆర్ఎస్ వారి పాలనలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఫాం హౌస్‌కే పరిమితం అయినారని ధ్వజమెత్తారు. ఏనాడు సచివాలయానికి వచ్చిన దఖలాలు లేవని అన్నారు. కేసీఆర్ ఏనాడు అధికారులతో గాని, మంత్రులతో గాని సమీక్ష చేయలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి 135 ఏళ్ల చరిత్ర ఉందని, జగదీష్‌రెడ్డి తండ్రికి, తాతకు కాంగ్రెస్ పాలన తెలుసని అన్నారు. దేశంలో సంస్కరణలు తీసుకుని వచ్చింది ఇందిరాగాంధీ అని, శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అని, దేశం కోసం ప్రాణాలర్పించిన చరిత్ర కాంగ్రెస్ నాయకులదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షఫీఉల్లా, ముదిరెడ్డి రమణారెడ్డి, వెలుగు వెంకన్న, వల్దాస్ దేవేందర్, పిల్లల రమేష్ నాయుడు, నరేడ్ల సోమయ్య, ఉపేందర్, కరుణాకర్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రమాబాయి అంబేద్కర్ గొప్ప త్యాగమూర్తి

## పెరుమాల్ల ప్రమోద్ కుమార్

## అంబేద్కర్ చౌరస్తాలో ఘన నివాళులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : జాతికోసం నలుగురు బిడ్డలను పోగొట్టుకున్న ఒక మహాతల్లి రమాబాయి అంబేద్కర్ అని పెరుమాల్ల ప్రమోద్ కుమార్ అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సతీమణి మాతా రమాబాయి అంబేద్కర్ 127వ జయంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యములో మాతా రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి ఆమె సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ రమా బాయ్ అంబేద్కర్ ఒక దళిత నిరుపేద కుటుంబంలో జన్మించి, చిన్నప్పుడే వివాహం చేసుకొని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చదువుకోవడానికి ఎన్నో కష్టాలు పడి కుటుంబ బారాని మోసి, బహుజన బిడ్డల భవిష్యత్ కోసం తన బిడ్డలను త్యాగం చేసిన త్యాగమూర్తి మాతా రామా బాయి అంబేద్కర్ అని గుర్తుకు తెచ్చారు. సామాజిక సమరత్వం కోసం తన జీవితా న్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి రమాబాయి అంబేద్కర్ అన్నారు. యువతీ యువ కులు రమాబాయి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో పెరుమాల్ల ప్రమోద్ కుమార్,రెడ్డిమళ్ల యాదగిరి, ముచ్చపోతుల శ్రీకాంత్, నిరుడు సైదులు, బొల్లు సైదులు,పెరుమాల్ల ప్రణయ్ కుమార్, బెల్లపు బాల శివరాజ్, రెడ్డిమల్ల వెంకట్, బసనగ్రర రాము,జంగిలి నాగరాజు, గాలి జీవన్, బెల్లపు ప్రసాద్, పవన్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా దర్వేశిపురం గ్రామంలోని రేణుకా ఎల్లమ్మ తల్లి సన్నిధిలో శుక్రవారం గుర్రంపోడు మండలం వెంకటాపురం(కే) గ్రామానికి చెందిన రామగిరి అనిల్ రావు ఆధ్వర్యంలో పిట్టలగూడెం గ్రామం ఉన్నత పాఠశాల 2001- 2002 సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళ నం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు అంతా ఒకే చోట కలవడం మాకెంతో ఆనందంగా ఉందని అన్నారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను స్నేహితులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహ, ధ్వజస్తంభ బొడ్రాయి

# కాశీ విశ్వేశ్వర స్వామి ప్రతిష్ట

## హాజరైన గాదరి కిషోర్ కుమార్, సంకినేని రవీందర్ రావు





తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగ తుర్తి మండల పరిధిలోని కరివిరాల గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహ, ధ్వజ స్తంభ, బొడ్రాయి, కాశీ విశ్వేశ్వర స్వామి ప్రతిష్ట కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ బోనగిరి జనార్ధన్ కమిటీ, రామదండు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ప్రతిష్ట కార్యక్రమానికి దాతలు మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, ధ్వజస్తంబదాతలు "సంకినేని బ్రదర్స్" బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్రావు ముఖ్య అతిథు లుగా హాజరు కావడం జరిగింది. ఆలయ అర్చకులు వారితో ప్రత్యేక పూజలు నిర్వహించినారు. తదనంతరం వారిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపినారు. ఆలయ కమిటీ తెలిపిన వివరాల ప్రకారం గా 2012లో కరివిరాల గ్రామస్తులు రామాలయాన్ని నిర్మించుకోవడం జరిగింది.2016లో ఎన్‌హెచ్ 365 రోడ్డు విస్తరణలో రోడ్డు విస్తరణ అధికారులు ఇచ్చిన 16 లక్షలు, అదే గ్రామం, సమీప గ్రామాలలోని దాతలతో సమకూరిన 40 లక్షల వ్యయంతో ఈ ఆలయాన్ని నిర్మించుకోవడం జరిగిందని అన్నారు. శివకేశ వులు ఇద్దరూ ఒకే ప్రాంగణంలో వెలిసిన ఘనత ఇక్కడి ప్రత్యేకత. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాతా శిశు మరణాలను తగ్గించడాన్ని సవాల్‌గా తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

గర్భిణి స్త్రీ సైతం ఆరోగ్యంగా ఉండేలా అవగాహన కల్పించాలని అన్నారు. గర్భం దాల్చిన తర్వాత గ్రామాలలోని ఆశ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి వారికి అరోగ్య సంరక్షణ పై అవగాహన కల్పించాలని, అవసరమైతే వైద్యాధికారులు గర్భిణీ స్త్రీలకు కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు.ప్రసవం కష్టం అయ్యే కేసులు, కవల పిల్లలు, హైరిస్క్ కేసులను మాత్రమే జిజిహెచ్, ఏరియా ఆసుపత్రులకు పంపిం చాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల వారిగా సమీక్ష నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృనాయక్, డాక్టర్లు స్వరూప రాణి, వందన, డిప్యూటీ డిఎంహెచ్వోలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, ఆశ కార్యకర్తలు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆయన తెలిపారు. అలాగే స్టాట్యూరీ నాన్ స్టాచ్యుటరీ కవర్లు వీటన్నిటి పట్ల అవగా హన కలిగి ఉండాలని, మరోసారి ఎన్నికలకు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరుగు తుందని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో ఎన్నికల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించ వద్దని పూర్తి జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలను విజయవంతంగా నిర్వ హించాల్సిందిగా ఆయన కోరారు. ఆర్డిఓ నల్గొండ ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, ఎల్డిఎం శ్రామిక్, ఎన్నికల శిక్షకులు కొండమల్లేపల్లి ఎంపీడీవో బాలరాజు రెడ్డి ఉన్నారు.

# స్వర్ణగిరి పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన సేవ



భువనగిరి, మేజర్ న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వ హించడం జరిగింది. సుప్రభాతసేవ అనంత రం శ్రీ మహాలక్ష్మి అమ్మ వారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యా రాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం పురస్కరించుకొని రోహిణి నక్షత్రం సందర్భంగా మదన్న వేణుగోపాల స్వామి వారికి నవ కలుష పంచామృత అభిషేకాన్ని అర్చక స్వాములు నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండ పంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయ కుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివా రిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానంద కరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనా మాలతో, విశేష కుంకుమార్చన సేవ చేయడం జరిగింది. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# వలసదారుల పై అమెరికా అమానుషాన్ని ఖండిస్తున్నాం


### ఎండి జహంగీర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు



భువనగిరి, మేజర్‌న్యూస్ : అక్రమ వలసదారులను ఏదేశ చట్టమైన అంగీకరిం చదు. అక్రమ వలసలను నివరించాల్సిందే కానీ వలస దారులను తిరిగి ఆయాదేశాలకు తిరిగి పంపే విధానం తీవ్ర అభ్యంతకరంగా ఉన్నది. భారత వలస దారులను సరుకులు సరఫరా చేసే యుద్ధ విమానాల్లో కుక్కి తీసుకరావడం అమానుష మైనది దీన్ని ఖండిస్తున్నాం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు. శుక్రవారం వారు సిపిఎం జిల్లా కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. అమెరికాలో వలస దారులుగా ఉన్న భారతీయుల కాళ్ళు చేతులకు సంకెళ్ళు వేసి యుద్ధ ఖైదీల్లగా పంపించడం ఘోరం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధంలో పట్టుబడిన ఖైదీలను కూడా గౌరవంగా చూడాలని నిబంధనలు ఉన్నాయి, కానీ అమెరికా అధ్యక్షులు ట్రంప్ యుద్ధ నేరస్తుల్లాగ వలస వాసుల పట్ల వ్యవహరించడం ఖండిస్తున్నాము. ప్రధాని మోదీ అనుసరించిన ఆర్థిక విధానాలు, నిరుద్యోగాన్ని పెంచి పోషించడం వల్ల గత్యంతరం లేక భారత మేధోసంపత్తి వలస వెళ్తుంది. దీనికి ప్రధాన కారణం భారత నిరుద్యోగ రేటు రోజు రోజుకు పెరగటమే అని భారతీయ వలస దారులను గౌరవంగా తీసుకరావడం కోసం కేంద్ర ప్రభుత్వం భాద్యత వహించాలని అన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు

### వర్గీకరణ విషయంలో వెనక్కు తగ్గేదెలేదన్న మంత్రి దామోదర రాజ నర్సింహ



భువనగిరి, మేజర్‌న్యూస్ : సుప్రీంకోర్టు సూచనల మేరకు ఎస్సీ వర్గీకరణ, విషయంలో ముందుకు వెళ్లేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్, శమీమ్ అక్తర్ ఏక సభ్య కమీషన్, నివేదికను రాష్ట్ర మంత్రివర్గం, శాసనసభ ఆమోదంకు కృషిచేసిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహను ఆర్‌పిఎస్ జిల్లా నాయకులు కాకునూరి మహేందర్ శుక్రవారం హైదరాబాదులో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణపై తదుపరి కార్యకాచరణ కోసం ప్రభుత్వ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరినట్లు చెప్పారు. మంత్రి మాట్లాడుతూ రిజర్వేషన్ అమలు పరచడంలో వెనక్కి తగ్గేది లేదని సూచించారు.

# మహిళ కనబడుటలేదు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : మహిళ అదృశ్యమైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. చౌటుప్పల్ మండలం, పీపల్ పహాడ్ గ్రామానికి చెందిన బోధసు హరిత(32), గురువారం నుండి కనబడుట లేదని భర్త బోధసు రాము శుక్రవారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సిఐ మన్మథ కుమార్ తెలియజేశారు. భర్త బోధసు రాము ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే 8712662744, 8712662481 నెంబర్లకు సమాచారం అందించగలరని సిఐ తెలిపారు.

# స్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధం కావాలి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని మున్సిపల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొగుదాల రమేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల మండల పరిధిలోని పీపల్ పహాడ్ గ్రామం నందు స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధంలో భాగంగా గ్రామ శాఖ సమావేశాన్ని అధ్యక్షులు బోయపల్లి అరుణ్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి స్థానిక సంస్థల ఇన్చార్జులు మున్సిపల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొగుదాల రమేష్ గౌడ్, మాజీ 3వ వార్డు కౌన్సిలర్ బండమీది మల్లేశం, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముప్పిడి కృష్ణలు పాల్గొని మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు ఎర్ర బాలయ్య, దోసపాటి జ్యోతి జంగయ్య గౌడ్, అశ్విన్, రంగానాథ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు నరసింహ, అంజిరెడ్డి, సురేష్, నరేష్, మహేశ్వర్, బాలకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కిడ్స్ వేర్ ప్రారంభం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని హ్యాండ్లూమ్ మార్కెట్ రోడ్ నందు గల చిన్నపిల్లల బట్టల కొరకై నూతన కిడ్స్ వేర్ షాపును ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన జక్కల నరేందర్ యాదవ్ ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవానికి పలు రాజకీయ పార్టీల నాయకులు, అఖిలభారత యాదవ మహాసభ మండల కమిటీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కిడ్స్ వేర్ యజమాని జక్కల నరేందర్ యాదవ్ మాట్లాడుతూ.. పురపాలక ప్రాంత పరిసర ప్రజలు చిన్నారుల కొరకై ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోగలరని కోరారు. చిన్నపిల్లల కోసం పుట్టినప్పటి నుండి సుమారు 15 సంవత్సరాల లోపు గల పిల్లలకు అన్ని రకాల దుస్తులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, యువజన అధ్యక్షులు రాచకొండ భార్గవ్, చెరుకు లింగస్వామి, బిజెపి మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్, మాజీ వార్డ్ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, కార్యదర్శి ఆలే చిరంజీవి, మాజీ మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఫకీరు శ్రీనివాస్ రెడ్డి, కదారి ఐలయ్య, వంగాల రమాకాంత్, అఖిల భారత యాదవ మహాసభ చౌటుప్పల మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్, నల్ల పర్వతాలు యాదవ్, చిలకల శ్రీనివాస్ యాదవ్, జక్కల శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడి పాత్ర చిరస్మరణీయం

### మండల విద్యాధికారి గురువరావు





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుడి పాత్ర చిరస్మరణీయంగా మిగిలిపోతుందని చౌటుప్పల మండల విద్యాధికారి గురువరావు అన్నారు. చౌటుప్పల పురపాలక కేంద్రంలోని బీసీ కాలనీ నందు మండల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పాదూరి సురేందర్ రెడ్డి జనవరి 31వ తేదీన పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాల ఆవరణంలో వారికి పదవి విరమణ సన్మానోత్సవ సమావేశంని ప్రధానోపాధ్యాయులు కె హర్షవర్ధన్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి గురువారావు, మండల నోడల్ అధికారి నర్సింగారావు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులను తీర్చిదిద్దే పాత్రలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని కొనియాడారు. పదవి విరమణ పొందుతున్న పాదూరి సురేందర్ రెడ్డికి శాలువలతో ఘనంగా సత్కరించి వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి శెట్టి శ్రీను, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె.శివకుమార్, అధ్యాపక బృందం ప్రభావతి, అన్నపూర్ణ,దుర్గాబాయి విద్యార్థులు పాల్గొన్నారు.

# జలసాధన సమితి కరపత్రాల వితరణ

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మండల పరిధిలోని పీపల్ పహాడ్ గ్రామంలో శ్రీ ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి ఆధ్వర్యంలో గ్రామ రైతులకు కరపత్రాలు వితరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సాగునీళ్లు తెచ్చుకోవాలని వేసిన పంటలు నీళ్లు లేక ఎండిపోతున్నాయని అన్నారు. ఎక్కువగా కల్లుగీత కార్మికులు కళ్ళు అమ్ముకొని జీవనం సాగిస్తున్నామని వర్షాలు లేక చెట్ల నుండి కల్లు ఎక్కువగా రావట్లేదని వాపోయారు. గ్రామ ప్రజలు పార్టీలకతీతంగా ఒకతాటిపైకి వచ్చి కమిటీగా ఏర్పడాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ చీర్క రాణి– రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ వరకాంతం పెంటారెడ్డి, బద్దం అంజిరెడ్డి, బొమ్మిడి నర్సిరెడ్డి, మునుకుంట్ల వెంకటేశం గౌడ్, ఎర్ర గాలయ్య, నూనె సహదేవ్ యాదవ్, మల్లేశం, ఎర్ర బుచ్చయ్య, తోటకూర మల్లేశం జలసాధన సమితి సభ్యులు కంచరకుంట్ల వెంకటరెడ్డి, బూడిద జగన్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపి సుధాకర్, మెట్టు సుదర్శన్ రెడ్డి, రైతులు ప్రతినిధులు పాల్గొన్నారు.



సూర్య



# సాగునీటి కోసం సీఎం, మంత్రులకు ఉత్తరాలు పంపిన రైతులు




రాజపేట, మేజర్‌న్యూస్ : కాళేశ్వరం 15వ ప్యాకేజి ద్వారా రాజపేట మండలంలోని అన్ని గొలుసు కట్టు చెరువులను నీటితో నింపి ఇక్కడి రైతాంగాని ఆదుకోవాలని, మండల రైతులు జేఏసీగా ఏర్పడి 22 రోజులుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. సాగునీటి కోసం మూడు వారాలుగా తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పందించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఉత్తరాలు పంపి తమ సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు. సందర్భంగా రైతులు మాట్లాడుతూ.రాజపేట మండలం మీదుగా గోదావరి జలాలు తుంగతుర్తికి పోతున్న రాజపేట మండ లానికి ఎటువంటి ప్రయోజనం లేదని, చెరువులు వట్టిపోయి, భూగర్భ జలాలు అడుగంటాయని, ప్రజా ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ పెద్దలు స్పందించి తమకు సాగునీరు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ ఎర్ర గోకుల జశ్వంత్, గౌరవ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఉపేందర్, చిగుళ్ల బీరయ్య, నాగపురి పుల్లయ్య, చింతల దాసు, గంధమల సురేష్, రాజనర్సు, రాజయ్య, బిక్షపతి పాల్గొన్నారు.

# పిఆర్ఆర్ ఫౌండేషన్ సేవలు మరువలేనివి

## సాయి సంజీవని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అంజయ్య

## పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి



మునుగోడు, మేజర్‌న్యూస్ : పిఆర్ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ సేవలు మరువలేనివి అని సాయి సంజీవని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అంజయ్య అన్నారు.శుక్రవారం మండలంలోని కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మునుగోడు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పలివెలలో పదవ తరగతి విద్యార్థులకు పిఆర్ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ పరీక్షలకు ఉపయోగపడే విధంగా పిఆర్ఆర్ ఫౌండేషన్ స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయం అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి అయిన రామాబాయ్ జయంతి సందర్భంగా జ్ఞానం వర్ధిల్లాలని విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజికంగా చైతన్యం చేస్తూ విద్యతో పాటు సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని మార్పు దిశగా ప్రయత్నం చేస్తున్న పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు కృషి అభినందనీయమని ఆయన అన్నారు.భవిష్యత్తులో పిఆర్ఆర్ ఫౌండేషన్ నిర్వహించే కార్యక్రమాలలో ప్రత్యక్షంగా పరోక్షంగా మా సాయి సంజీవని హాస్పిటల్ పాత్ర వైద్యంతో పాటు విద్యారంగంలో కూడా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్ నారాయణ, కేజీబీవి ఏస్ఓ పుష్పాలత, ఎండి రఫీ, రేణుక, దత్తేశ్వర్, యాదయ్య, వెంకటేశ్వర్లు, సంజీవ ఆంజనేయులు, గిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విజయ గణపతి దేవాలయం వార్షికోత్సవం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని విజయ గణపతి దేవాలయం 20వ వార్షికోత్సవం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం భక్తజన సమూహంలో కనుల పండువగ నిర్వహించారు. ఆలయ వేద పండితులు ఉదయం తెల్లవారుజామునండి స్వామివారికి పంచామృత అభిషేకాలు జరిపి తిరొక్క పూలతో అలంకరించారు. ఈ సందర్భంగా పట్టణ నలుమూలల నుండి తరలి వచ్చిన భక్తులు సిద్ధి బుద్ధి సమేత విజయ గణపతి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భారీగా తరలివచ్చిన భక్తులకు అన్నదానాన్ని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి కృష్ణయ్య, చలపతి శివ, ఓరుగంటి బ్రహ్మం, చలపాటి రామారావు, వంగవీటి లక్ష్మణ్ రావు, గోపారపు ఉపేందర్, మేకల నరేష్, తుంగతుర్తి శేషగిరిరావు, ఓరుగంటి నవీన్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటుంది

## అధైర్యపడొద్దు ఆరోగ్యం జాగ్రత్త

## బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అమరబోయిన శ్రీనివాస్ యాదవ్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ వెన్నెముక ఆపరేషన్ చేపించుకున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ శుక్రవారం ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని అధైర్యపడొద్దని, ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని మనోధైర్యాన్ని కల్పించి వారి కుటుంబానికి బాసటగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, మాజీ సర్పంచులు దొంగల లక్ష్మీనారాయణ, పొట్టా విజయ కిరణ్, మాజీ సొసైటీ చైర్మన్ ముత్తవరపు రమేష్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఉద్దండు, పట్టణ యూత్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, పట్టణ నాయకులు మాదాల ఉపేందర్, కిరణ్ చౌదరి పాల్గొన్నారు.

# నేడు నవోదయ ప్రవేశ పరీక్ష

కోదాడ, మేజర్‌న్యూస్ : నవోదయ విద్యాలయల్లో 9, 11 తరగతుల మిగులు సీట్ల ఖాళీల భర్తీకై ప్రవేశ పరీక్షను శనివారం పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ సీసీ రెడ్డి పాఠశాలల్లో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి సలీం షరీఫ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒకటిన్నర వరకు నిర్వహించబడునని విద్యార్థులు 10 గంటలకే పరీక్షా కేంద్రాన్ని హాజరుకావాలని సూచించారు. జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 240, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 240, సెయింట్ జోసెఫ్ సీసీ రెడ్డిలో 274 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో గల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠలను బోధించారు. విద్యార్థులు కలెక్టర్‌గా, జిల్లా విద్యాధికారిగా, ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా అలరించారు. ఈ సందర్భంగా వసతిగృహ సంక్షేమ అధికారి, ప్రధానోపాధ్యాయురాలు కే.నాగజ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటి సాధన కొరకు నిరంతరం కృషి చేయాలి అన్నారు. తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాలను నెరవేర్చాలన్నారు. వసతి గృహాల్లో ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉషారాణి, సుజాత, రేణుక, పద్మాబాయి, స్వరూప, రేణుక, ప్రియాంక, స్వాతి, నాగేశ్వరరావు, సరిత, లలిత విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన కంఠ ఉమా మహేశ్వర స్వామి పండుగ

## జల బిందెలతో స్వామివారలకు జలాభిషేకాలు





నూతనకల్, మేజర్‌న్యూస్ : గౌడ కులస్తుల ఆరాధ్య దైవం, ఇలవేల్పు అయిన శ్రీ శ్రీ శ్రీ సురమాంబ కంఠమామహేశ్వర స్వామి వారల పంచమ కళ్యాణ మహోత్సవం మండల కేంద్రంలో 7,8,9 తేదీలలో ఘనంగా నిర్వహించనుండగా శుక్రవారం జలబిందెల కార్యక్రమంతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా గౌడ కులస్తులందరూ జల బిందెలతో సామూహికంగా బాజా భజంత్రీలు, కోలాటాల నడుమ ఉయ్యాలలు ఊగుతూ, నాట్యాలు చేస్తూ, ఊరేగింపుగా బయలుదేరి వెళ్లి వనంలో గల స్వామివారలకు జలాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ సుందర దృశ్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. నేడు రాత్రి బోనాల చెల్లింపు కార్యక్రమం, స్వామివారల కళ్యాణ మహోత్సవం నిర్వహించబడుతుందని, అనంతరం ఆదివారం ఉదయం ఎల్లమ్మ, మైసమ్మ, పోతరాజుల దేవతలకు యాట పోతుల బలిహరణ కార్యక్రమం నిర్వహించబడుతుందని గౌడ సంఘం నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బూడిద మల్లయ్య గౌడ్, ఉపాధ్యక్షులు మద్దెల సురేందర్ గౌడ్, సంఘ సభ్యులు బండపల్లి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు బండపల్లి యాదగిరి, బండపల్లి సాగర్, మొగుళ్ళ శ్రీరాములు, బండపల్లి లింగయ్య, భిక్షం, పూజల సైదులు, సమ్మేటి వెంకటేష్, చందు, దశరథ, భూపతి వెంకన్న, మహేష్, జలంధర్, రవి, లింగయ్య, లక్ష్మయ్య, సాయిలు, వెంకన్న, శేఖర్, మధుసూదన్, ఉపేందర్, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

# ముగిసిన కబడ్డీ పోటీలు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా పోలీసు శాఖ వారి ఆధ్వర్యలో 'మిషన్ పరివర్తన్- యువతేజం' కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన కబడ్డీ పోటీలలు నేటితో ముగిసాయి. ఈ కబడ్డీ పోటీలకు మొత్తం 16 టీములు పాల్గొన్నాయి. మొదటి బహుమతి కొప్పల్ గ్రామానికి చెందిన మనోహర్ రెడ్డి టీముకు 5000 రూపాయలు, రెండో బహుమతి చేపూర్ గ్రామానికి చెందిన రేపాక రంజిత్ కుమార్ టీముకు 2500 రూపాయలు, మూడో బహుమతి మోడల్ స్కూల్ గణేష్ టీము వారు 1500 రూపాయలు గెలుపొందారు మరియు బెస్ట్ డిఫెండర్ అవార్డు గణేష్ రెడ్డికి 500 రూపాయలు, బెస్ట్ ప్లేయర్ అవార్డు ప్రవీణ్ 500 రూపాయలు గెలుపొందారు, గెలుపొందిన వారికి షీల్డ్ లు మరియు నగదు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కొండ మల్లేపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ గౌడ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువత దృఢంగా తయారవడానికి, మానసికోల్లాసానికి ఎంతగానే ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రంపూడ్ ఎస్సై పసుపులేటి మధు, సిబ్బంది కళాశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

**మునుగోడు :** యువతలో క్రీడా నైపుణ్యాలు పెంపొందించేందుకే మిషన్ పరివర్తన్



యువతేజం కార్యక్రమాన్ని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రవేశ పెట్టారు. ఎస్పీ ఆదేశానుసారం నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి కబడ్డీ పోటీలకు మండలంలో 16 టీంలు పోటీపడ్డారు. ఈ పోటీలలో పూల్ ఏ, పూల్ బి టీంలు పోటీ పొడగా సింగారం, ఊకొండి గ్రామాల కబడ్డీ టీంలు ఫైనల్‌కు చేరాయి. రెండు పక్క పక్క గ్రామాలు కావడంతో ఫైనల్ మ్యాచ్ రసవత్తకరంగా మారింది. ఈ ఫైనల్ మ్యాచ్ చూడటానికి మండల వ్యాప్తంగా క్రీడాకారులు అధిక సంఖ్యలో క్రీడా స్ఫూర్తిని పొందుతారాని ఆసక్తి నెలకొన్నది. మరి ఈ ఫైనల్ మ్యాచ్‌లో గెలుపు ఎవరిదో వేచి చూడాల్సిందే మరి. మండల స్థాయి కబడ్డీ పోటీలలో గెలుపొందిన వారికి పోలీస్ శాఖ ప్రథమ బహుమతి రూ.5000 ద్వితీయ బహుమతి రూ.2500 తృతీయ బహుమతి 1500 బహుమతులను ప్రకటించుంచనున్నారు.

**చింతపల్లి :** నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అదేశాల మేరకు నల్గొండ





జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మండల స్థాయి కబడ్డీ పోటీలను దేవరకొండ ఏ.ఎస్.పి. మౌనిక ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. మొత్తం 22 టీంలు పోటీలలో పాల్గొన్నాయి. నేల్వల పెల్లి గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, ప్రణవ గ్రూప్ చైర్మన్ బూరుగు రవి క్రీడాకారులకు జెర్సీలు, షీల్డు పంపిణీ చేశారు. గెలుపొందిన విజేతలకు సీఐ నవీన్ కుమార్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీఓ, ఎంఈఓ, ఎస్ఐ బి.యాదయ్య, పోలీస్ స్టేషన్ సిబ్బంది, వివిధ పాఠశాలల పిడిలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమోద్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటా

## - కోమటిరెడ్డి వెంకటరెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర రోడ్లు భవనాలు, శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తో కలిసి భువనగిరి పర్యటనకు విచ్చేసి ఇటీవల సతీ వియోగం పొందిన పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ఇంటికి విచ్చేసి రోజా చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అనారోగ్యంతో ప్రమోద్ కుమార్, సతీమణి రోజా మృతి చెందడం కుటుంబానికి తీరని లోటు అని, వారి అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం వెలిబుస్తున్నామని కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని, ప్రమోద్ కుమార్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ కుటుంబం అండగా ఉంటుందని, అన్నివేళలా కుటుంబానికి కష్టనష్టాలు తోడుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్లు బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్, జిల్లా కాంగ్రెస్ ఎస్సి విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి మజర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, వివిధ సంఘాల నాయకులు బట్టు రామచంద్రయ్య, సురపంగ శివలింగం, ఇటుకల దేవేందర్, పిట్టల బాలరాజు, శివాలయం చైర్మన్ కొల్లూరి రాజు, మాజీ కౌన్సిలర్లు పడిగల ప్రదీప్, ఈరపాక నరసింహ, ఎండి సలావుద్దీన్, కాల్య నాగరాజు, ఏడు మేకల మహేష్, ఎండి మసూద్, పల్లెర్ల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఆవిష్కరణ



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని చింత బజార్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీ దంపతులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి సర్దార్ పాపన్న గౌడ్ అని,వారి పోరాట స్ఫూర్తిని మనం ఆదర్శంగా తీసుకోవాలని, వారి ఆశయ సాధనకోసం అందరం పనిచేయాలి, ఆయన పోరాట స్ఫూర్తిని అలవర్చుకోవాలన్నారు. సర్దార్ సర్వాయి పాపాన్న గౌడ్ పోరాట చరిత్రను, వారసత్వాన్ని ముందు తరాలకు,అందించే ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బండపల్లి శ్రీను, మొగుళ్ళ శ్రీరాములు, మారగాని వెంకటాచలం, బూడిద మల్లయ్య, మద్దెల సురేందర్, బండపల్లి బుచ్చి రాములు, బండపల్లి సాయిలు, బండపల్లి లింగయ్య(పోస్ట్) కనకటి యాదగిరి, మారగని వెంకన్న గౌడ్, బండపల్లి యాదగిరి, బండపల్లి సాగర్,మొగుళ్ల రవి, మొగుళ్ళ వెంకన్న, పూజల కోటయ్య, కొత్వలా ఉప్పలయ్య, ముత్యం ప్రసాద్,బత్తిని లింగయ్య, బత్తిని నారాయణ, భూపతి వెంకన్న అండెం శ్రీరాములు,బత్తిని లక్ష్మయ్య,బూడిద శ్రీనివాస్ బండపల్లి మహేష్, బండపల్లి చంద్రు, బండపల్లి సంపత్, బూడిద శ్రీకాంత్, బండపల్లి జలంధర్ మారగని రమేష్, బండి మహేష్, బండి అనిల్, బత్తిని కళ్యాణ్, గౌడ సంఘం సభ్యులు, యూత్ సభ్యులు, మహిళాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# "వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయండి"

## - రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి బర్రె జహంగీర్ విజ్ఞాపన

## - వర్గీకరణ విషయంలో వెనక్కు తగ్గేదెలేదన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : సుప్రీంకోర్టు సూచనల మేరకు ఎస్సీ వర్గీకరణ విషయంలో ముందుకు వెళ్లేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ శమీమ్ అక్తర్ ఏక సభ్య కమీషన్ నివేదికను రాష్ట్ర మంత్రివర్గం, శాసనసభ ఆమోదించిన నేపద్యంలో వర్గీకరణపై తదుపరి కార్యకాచరణ కోసం ప్రభుత్వ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, భువనగిరి మున్సిపల్ మాజీ ఛైర్మన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో విజ్ఞాపన చేయడం జరిగింది. భువనగిరి జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి వీలైనంత త్వరగా వర్గీకరణ అమలుజరిగేల ముఖ్యమంత్రిని ఒప్పించాలని కోరారు. అంతకుముందు అసెంబ్లీలో కమీషన్ నివేదికను ఆమోదించిందుకు గాను ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. దళిత సంఘాల నాయకులతో కలిసి మంత్రిని సన్మానించారు. అదేవిధంగా నిర్మాణంలో ఉన్న అంబేద్కర్ భవనంలో మౌళికసదుపాయాల కల్పనకు నిధులు మంజూరి చేసి పనులు పూర్తిచేయించి వచ్చే అంబేద్కర్ జయంతి నాటికి ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ వర్గీకరణ విషయంలో ప్రభుత్వం వెనకడుగు వేసే ప్రసక్తేలేదని వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో మిగిలిన ప్రక్రియ జరుగుతుందని, ఇందుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తి చిత్తశుద్ధితో ఉన్నారని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న అంబేద్కర్ భవనానికి సంభందించి ఇంకా అవసరమైన పనుల కోసం నిధులు మంజూరి అయ్యేలాగా చూస్తామని, ఏప్రిల్ నెలలో జరిగే అంబేద్కర్ జయంతి నాటికి ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బట్టు రామచంద్రయ్య, సోమేశ్వర ఆలయ కమిషన్ చైర్మన్ కొల్లురి రాజు, మాజీ కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, పడిగెల ప్రదీప్, దర్గాయి హరిప్రసాద్, బర్రె సుదర్శన్, బండారు రవివర్ధన్, సురుపంగ శివలింగం, ఇటుకల దేవేందర్, బానోతు భాస్కర్ నాయక్, దర్గాయి దేవేందర్, చిలివేరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సదర్భంగా పార్కింగ్ స్థలాన్ని పరిశీలించిన ఎంపీడీవో, ఎస్ఐ

అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ : మహాశివరాత్రి సదర్భంగా అడవిదేవులపల్లి మండల కేంద్రములోని సత్రశాల బౌద్ధమ గుళ్ళ దగ్గర పార్కింగ్ స్థలాన్ని పరిశీలించిన ఎంపీడీవో మాతంగి రమేష్ ఎస్ఐ శేఖర్‌లు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాశివరాత్రికి వచ్చే భక్తులకు ఏల్లటి పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్యామ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండల పరిధిలోని గుండ్ల బావి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థ ఎన్నికల ఇన్చార్జిలుగా చౌటుప్పల్ కాంగ్రెస్ మున్సిపల్ ఉపాధ్యక్షులు కళ్లెం దయాకర్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొబ్బిళ్ళ మురళిలు పాల్గొని మాట్లాడారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికై వివిధ అంశాలపై చర్చించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త స్థానిక సంస్థ ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గంగాపురం వెంకటేష్ గౌడ్, మల్లారెడ్డి, అంజిరెడ్డి, దామోదర్ రెడ్డి, అన్నపురెడ్డి, యాదయ్య, సురేష్, వెంకటేశం, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల కోడ్ నిబంధనల ప్రకారమే

# జాతర నిర్వహించుకోవాలి

### ఎస్సై సురభి రాంబాబు



చిలుకూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని జెర్రిపోతుల గూడెంలో ఎన్నికల కోడ్ ప్రకారమే జాతర నిర్వహించుకోవాలని చిలుకూరు మండల ఎస్సై సురభి రాంబాబు గౌడు సూచించారు శుక్రవారం చిలుకూరు మండల పరిధిలోని జెర్రీ పోతుల గూడెం గ్రామంలో కనకదుర్గమ్మ జాతర సందర్భంగా నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఎస్సై రాంబాబు మాట్లాడుతూ జాతరలో డీజే గాని డాన్సులు గాని రాజకీయ నాయకులు ఫ్లెక్సీలు ఎలాంటివి పెట్టరాదని జాతరను శాంతియుతంగా నిర్వహించుకోవాలని అని సూచించారుజాతరలో రాజకీయ పార్టీల నాయకులు గ్రామస్తులు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి, బిపి, షుగర్, క్యాన్సర్ రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని డాక్టర్ స్రవంతి, ఎస్ఓ సాంబశివరావు, ఎంఓ వీరయ్య, హెచ్ఈఓలు శ్రీనివాసులు, చంద్రశేఖర్ రాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

### దేవరకొండ నియోజకవర్గం

### మాల మహానాడు ఆధ్వర్యంలో

# ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



దేవరకొండ, మేజర్‌న్యూస్ : ఎస్సీ వర్గీకరణ ఏకపక్షంగా జరిగింది. పార్లమెంట్ ద్వారా జరిగే వర్గీకరణ అసెంబ్లీ ద్వారా చేయడం ఒక కుట్ర. 2011 జనాభా లెక్కల ప్రకారం చేయడం వల్ల ఏం శాస్త్రీయత ఉంటుంది ? బిజేపి రాష్ట్రాలలో ఎక్కడైనా జరిగిందా ? మోడీ, చంద్రబాబుల మెప్పు కోసం దళితుల్ని విభజిస్తావా. మాలల జనాభాలో అన్నీ తప్పుడు లెక్కలు. న్యాయ పోరాటానికి, రాజకీయ పోరాటానికి సిద్ధం మాలలు రోడ్ల మీదకు రాండి, అడుగడుగునా నిలదీయండని పిలుపు. ఎక్కువ కాలం ఈ వర్గీకరణ ప్రక్రియ నిలవదు. సూప్రీంకోర్ట్ తీర్పుకు విరుద్ధంగా వర్గీకరణ. మాలలకు జరుగుతున్న అన్యాయాలపై త్వరలో గడప గడపకు వెళ్తాం. శుక్రవారం దేవరకొండ పట్టణంలో స్థానిక బస్టాండ్ సమీపంలో రహదారిపై ఎస్సీ వర్గీకరణపై ఏక సభ్య కమిషన్ ఇచ్చిన రిపోర్టు ఆశాస్త్రీయంగా ఉందని పత్రాలను, ప్రభుత్వ దిష్టిబొమ్మను మాల మహానాడు నాయకులు దగ్ధం చేశారు ఈ సందర్భంగా మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి మాట్లాడుతూ ఇటీవల అసెంబ్లీలో ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ అంశం పూర్తిగా అశాస్త్రీయమైనదని, సూప్రీంకోర్ట్ తీర్పుకు విరుద్ధంగా వర్గీకరణ చేపట్టారని దేవరకొండ నియోజకవర్గం మలమహానాడు నాయకులు విమర్శించారు. కాంగ్రేస్ పార్టీకి అండగ నిలబడిన మాలలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మోసం చేశారని వాపోయారు, వర్గీకరణకు పూర్తిగా మద్దతిచ్చిన బిజేపి ప్రభుత్వం పాలిత రాష్ట్రాలలో ఎందుకు వర్గీకరణ అమలు చేయడం లేదని ప్రశ్నించారు, ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియదా అని ప్రశ్నించారు. మోడీ, చంద్రబాబుల మెప్పుకోసమే రేవంత్ రెడ్డి దళితులను విభజించాడన్నారు. వర్గీకరణ ప్రక్రియ 2011 జనాభా లెక్కల ప్రకారం జరగడమే శాస్త్రీయం కాదని అన్నారు. మాలల జనాభాను పూర్తిగా తక్కువ చేసి చూపించారని అన్నారు.దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మాలలు మరింత పోరాటాలకు సిద్ధమవాలని రోడ్ల మీదకు రావాలని అన్నారు. మాలమహానాడుగా మాలలకు జరుగుతున్న అన్యాయం పై గడప గడపకు వెళ్ళి పోరాట చైతన్యాన్ని నింపుతామని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి మాలలు రిటన్ గిఫ్ట్ ఇస్తారని మలమానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్, బహుజన మేధావి డాక్టర్ ఏకల రాజారావు, మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం ఉపాధ్యక్షులు చెన్నయ్య, డివిజన్ ఉపాధ్యక్షులు చలి చీమల పర్వతాలు, మాల మహానాడు డిండి మండల అధ్యక్షులు నారీమల్ల మల్లేష్, చందంపేట మండల అధ్యక్షులు గోకమల ఆంజనేయులు, కందుకూరు గ్రామశాఖ అధ్యక్షులు నారీమల్ల భాస్కర్, నారీమల్ల శ్రీనయ్య, నూనె ప్రసన్నకుమార్ గోరటి అంజి, భయ్యా శ్రీను, నంది. వెంకటయ్య మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వైద్య చికిత్స పై ఆశా కార్యకర్తలకు అవ గాహన

దామరచర్ల, మేజర్‌న్యూస్ ః వాహనదారులు,ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురైనప్పుడు క్షతగాత్రులకు అత్యవసర సమయంలో అందించాల్సిన ప్రాథమిక వైద్య చికిత్సపై మండల వైద్యాధికారి హడావత్ నాగేశ్వరరావు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108,102 , ఆశా వర్కర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వరారవు ప్రమాదాలకు గురైనప్పుడు క్షతగాత్రులకు అందించాల్సిన ప్రాథమిక వైద్య చికిత్స గురించి పలు అంశాలతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 108,102 సిబ్బంది పాక శ్రీహరి, శ్రీనివాస్, హరినాయక్, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఎస్ఎఫ్ఐ జిల్లా 45వ మహాసభలను జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల కరపత్రాల ఆవిష్కరణ




చింతపల్లి, మేజర్‌న్యూస్ : 17,18 ఫిబ్రవరి 2025 తేదీల్లో నల్గొండలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా 45వ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శిలు రామావత్ లక్ష్మణ్, బుడిగ వెంకటేష్ అన్నారు. శుక్రవారం మహాసభల కరపత్రాలను చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి అయోమయంగా ఉందని రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులు అనేకమైన విద్య రంగా సమస్యలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న కూడా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరం నర అవుతున్న కూడా ఇప్పటి వరకు రాష్ట్రానికి విద్యశాఖ మంత్రిని కేటాయించలేదన్నారు.విద్యరంగ సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అధికార యంత్రం కూడా విద్య రంగ సమస్యలను పరిస్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు.విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ రాక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు.ఈ మాహ సభలో మేధావులతో విద్యార్థులతో చర్చించి రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై సానుకూలంగా చర్చలు జరిపి భవిష్యత్తు కార్యక్రమాలకు సిద్ధం అవుతమన్నారు. ఈ మాసభలకు విద్యార్థులు మేధావులు యువత భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమం లో ఆంజనేయులు, మనోజ్, గురు, శ్రీకాంత్, కవిత, శారద, స్వాతి,మౌనిక, త్రిష తదితరులు పాల్గొన్నారు.

# టిబి నిర్ధారణ పరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః ప్రతి ఒక్కరూ టిబి నిర్ధారణ పరీక్షలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యం పరిరక్షించుకోవాలని మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న అన్నారు. శుక్రవారం పట్టణంలోని 48వ వార్డు కోటమైసమ్మ బజార్‌లో వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టిబి నిర్ధారణ, బిపి, షుగర్ పరీక్ష శిభిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేదల వార్డులో ప్రభుత్వం టిబి నిర్ధారణ పరీక్షలు చేయడం హర్షనీయమన్నారు. నిరుపేదలు అధికంగా ఉన్న ఈ వార్డులో పెద్ద ఆసుపత్రులకు వెళ్ళి పరీక్షలు చేయించుకోలేని పేదలకు ఈ శిభిరం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కేంద్ర ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో టిబి నిర్ధారణ పరీక్షలతో పాటు బిపి, షుగర్ పరీక్షలను ఉచితంగా చేసి, టిబి నిర్ధారణ అయిన వారికి ఉచితంగా ప్రతి నెలా మందులు ఇస్తారని తెలిపారు. టిబి వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించాలని లేకపోతే శరీరంలో వ్యాపించి జీర్ణవ్యవస్థను దెబ్బతీస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివప్రసాద్, సూపర్‌వైజర్ ఏకస్వామి, ల్యాబ్ టెక్నిషియన్ సుష్మ, ఏఎన్ఎం చిలకమ్మ, ఆశా కార్యకర్తలు విజయ, మణెమ్మ, పి శ్రీలత, బి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సమాజ సేవకు కొంతైనా తోడ్పాటును అందించాలి



సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ ః ప్రతి ఒక్కరు సమాజ సేవకు కొంతైనా తోడ్పాటు అందించాలని శ్రీభానుపురి సేవా బృందం నిర్వాహకులు శ్రీరంగం రాము కోరారు. శుక్రవారం చిల్లంచర్ల అనంతరాములు 3వ వర్ధంతి సందర్భంగా వారి కుమార్తెలు వెంపటి రజని, సోమా కృష్ణవేణి, నకిరెకంటి వేదవతి, వనపర్తి మమత, గుండా స్వప్న, శ్రీభానుపురి సేవాబృందం, వాసవి యూత్ క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ హాస్పటల్‌లో 200 మంది పేషంట్ల సహాయకులకు, సిబ్బందికి అన్నప్రసాద వితరణ చేశారు. అనంతరం ఆసుపత్రిలో డెలవరి అయిన తల్లి పిల్లలకు బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ, అన్ని వార్డుల్లో ఉన్న రోగులకు ఫ్రూట్ బాక్సులు పంపిణీ చేయగా, శ్రీఅన్నపూర్ణ అనాధ మానసిక వికలాంగుల వృద్ధాశ్రమంలోని నారాయణులకు మధ్యాహ్న అన్నప్రసాద వితరణ, అనాధలకు బెడ్‌షీట్స్ పంపిణీతో పాటు గోసేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజులు, పెండ్లి రోజులు, తదితర కార్యక్రమాలను ఆర్భాటాలు లేకుండా సమాజంలో ఉన్న అనాధలకు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీనివాస్, లక్ష్మి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పబ్బతి వేణుమాధవ్, బిక్కుమళ్ళ కృష్ణ, వెంపటి శబరినాథ్, యామ సంతోష్, వెంపటి రవితేజ పాల్గొన్నారు.

# వంగాల సేవలు చిరస్మరణీయం



సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ ః క్రైస్తవ సమాజానికి వంగాల యేసురత్నం అందించిన సేవలు సదా చిరస్మరణీయమని వివైఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు వంగాల రత్నప్రసాద్ అన్నారు. శుక్రవారం వంగాల యేసురత్నం 70వ జయంతి వేడుకలను వైవిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్, కొత్త బస్టాండ్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో సుమారు 500 మంది అన్నార్థులకు అన్నదానం చేసి మాట్లాడారు. వంగాల యేసురత్నం క్రైస్తవ సమాజానికే కాకుండా సభ్య సమాజానికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. ఆయన అడుగుజాడల్లోనే నేడు తాము సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని అందులో భాగంగా నేడు అన్నార్థులకు అన్నదానం చేయడం జరిగిందన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంగాల లాజరస్, సంద్రపాటి లాజరస్, నన్నెపంగ జయరాజ్, జిల్లెపల్లి కిరణ్, బొజ్జ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విద్యార్థినులు చదువులో రాణించాలి

## – గైనకాలజిస్ట్ డాక్టర్ గంపల శిరీష



హుజూర్‌నగర్ రూరల్,మేజర్ న్యూస్ః ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విద్యార్థినులు చదువులో రాణించాలని గైనకాలజిస్ట్ డాక్టర్ గంపల శిరీష అన్నారు.శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో యుక్త వయస్సులో విద్యార్థినులు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన సదస్సును నిర్వహించారు. అవగాహన సదస్సుకు హజరైన డాక్టర్ శిరీష ఆరోగ్య సమస్యలు, ముందస్తు జాగ్రతల గురించి విద్యార్థినులకు తెలియజేశారు. విద్యార్థినులు అడిగిన పలు సందేహాలకు వారికి అర్ధమయ్యేలా వివరించడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు శైలజ, విజయ, షబానా,మాధవి, కరుణ, అపర్ణ, జీవన, రామనరసమ్మ, కమలమ్మ, విజయలక్ష్మి, జానీభేగం, వనజ, పీడీ జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

# జాతీయస్థాయి స్కేటింగ్ పోటీల్లో సత్తాచాటిన వివేక్




చింతలపాలెం, మేజర్‌న్యూస్ ః జాతీయస్థాయి స్కేటింగ్ పోటీల్లో మండల పరిధిలోని దొండపాడు గ్రామానికి చెందిన గండెల వివేక్ సత్తా చాటాడు. కాగా వివేక్ బొమ్మలరామారంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల మధురైలో స్పీడ్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీల్లో అండర్ - 11 విభాగంలో పోటీపడి వ్యక్తిగత విభాగాల్లో రజిత,కాంస్య పతకాలు గెలుపొందాడు. ఈపోటీల్లో ఓవరాల్‌గా తెలంగాణ రాష్ట్రం నాల్గవ స్థానంలో నిలిచింది. వివేక్ తండ్రి గండెల రాజా బొమ్మలరామారం పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కుమారుడి ఆసక్తిని గమనించిన విద్యార్థి తల్లి దండ్రులు గండెల రాజారాజేశ్వరీ ప్రత్యేక శిక్షణ ఇచ్చి వివేక్‌ను ప్రోత్సహించారు. జాతీయస్థాయి స్కేటింగ్ పోటీల్లో తెలంగాణ తరపున సత్తాచాటి పతకాలు సాధించడంతో కోచ్,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పలువురు అభినందనలు తెలిపారు.

# దేవాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పట్టణ పరిధిలోని ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ సమీపంలో ఉన్న పడిగరాయి లక్ష్మీనరసింహా స్వామి దేవాలయంలో శుక్రవారం దాత నలజాల వెంకటేశ్వరరావు సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు, వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులు కోరిన కోర్కెలు తీర్చే స్వామి లక్ష్మీనరసింహా స్వామి అన్నారు. భక్తులు దేవాలయ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందించా లన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అధ్యక్షుడు శాగంరెడ్డి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి పొనుగుపాటి వెంకటేశ్వరరావు,కోశాధికారి గుర్రం చిన్న వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు తొడేటి సర్వయ్య, అర్చకులు నరసింహామూర్తి, నరసింహాచారి, భక్తులు పాల్గొన్నారు.

# నిజాయితీ నిరూపించుకోవాలి

మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ ః యురేనియం తవ్వకాలపై ముఖ్యమంత్రి మూడ్రోజుల క్రితం నోరు విప్పారు. నల్లమలలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా యురేనియం తవ్వకాలకు అనుమతీయబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉభయసభల్లో ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా సీఎం మరో అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచీ ఎవరికీ, ఏవిధమైన అనుమతులూ యివ్వలేదన్నారు. ఇక మీదట ఇవ్వబో మనీ తెలిపారు. ఆలస్యంగానైనా సీఎం స్పందించడం, ప్రభుత్వ వైఖరి చెప్పడం శుభపరిణామం. రాష్ట్రాన్ని చుట్టు ముట్టిన యురేనియం ముప్పుపై పోరు చేస్తున్న జనావళికి ఈ పరిణామాలు నైతికబలాన్నిస్తాయ నడంలో సందేహం లేదు. అదే సందర్భంలో ఇక అంతా రాష్ట్ర సర్కారే చూసుకుంటుందిలే.. అనే భ్రమలూ అక్కర్లేదని పర్యావరణ వేత్తలూ రాజకీయ విశ్లేషకులూ హెచ్చరిస్తున్నారు. అందుకని ఇప్పటికిప్పుడే ప్రభుత్వాన్ని అనుమానించలేం. కానీ ఆ వైపు సర్కారు నుంచి ఆచరణాత్మక అడుగులు అవసరం. ఈ ప్రకటనలకు మూడ్రోజుల ముందూ తర్వాతా కేంద్రం తన పని తాను చేసుకుపోతూనే ఉన్నది. 'సేవ్ నల్లమల' పేరుతో బయటా, సోషల్‌మీడియా వేదికగానూ వ్యక్తమవుతున్న నిరసనలను ఖాతరు చేయడం లేదు. అందుకు రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు(అటవీ, పర్యావరణ, మైనింగ్) అవసరమైన సాయం చేస్తూనే ఉన్నాయి. సమస్య రాష్ట్రమంతా రగులుతున్న ఈ దశలో ముఖ్యమంత్రికి తెలియకుండా ఈ పని జరుగుతున్నదనుకోలేం. ఉభయ సభల్లో ఏకగ్రీవ తీర్మానం చేసిన రోజు కూడా యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) బృాఎందం అధికారులు నాగర్‌కర్నూల్ సందర్శించారు. స్వయంగా యూసీఐఎల్ లోగోతో ఉన్న వాహనంలోనే ఢిల్లీ నుంచి అధికారులు ఇక్కడ కాలుమోపారు. అటకాయించి నిలదీసిన ఆందోళనకారులకు, ప్రశ్నించిన మీడియాకు మాత్రం మొక్కలు, తొక్కలకోసమొచ్చామని బుకాయించారు. ఆయుర్వేద మందుల తయారీకవసరమయ్యే మొక్కల పరిశీలన, పరిశోధనలు చేస్తున్నట్లు నమ్మబలికారు. ఆ మరుసటి రోజు కూడా ఈ ప్రాంతంలో కేంద్రానికి చెందిన ఓ హెలికాప్టర్ ఏరియల్ సర్వే చేసిందని స్థానికులు చెబుతున్నారు. వెయ్యిమీటర్ల లోతులో వేసిన బోర్ల నుంచి నీళ్లూ మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. భూ సేకరణకు రహస్య సర్వేలు కొనసాగుతూనే ఉన్నాయి.

కేంద్రం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని, ఏకపక్షంగా పోతున్నదని ఐదేండ్ల పాలనలో అర్థమైంది. రాజ్యాంగ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. కార్పొరేట్ అనుకూల విధానాలను మరింత వేగంగా అమలు చేసింది. ఫలితంగానే దేశ ప్రజలు నేడు మాంద్యంలోకి నెట్టబడ్డారు. తాజాగా యురేనియం తవ్వకాలూ వారి ప్రయోజనాల కోసమేనని ప్రజలూ రాష్ట్ర ప్రభుత్వమూ గ్రహించాలి. భూమి లోపల ఉన్న ఈ అణుధార్మిక పదార్థం ఓసారి బయటకొస్తే సంభవించే ముప్పును ఎవ్వరూ ఆపలేరు. యురేనియం అనుభవాలను ప్రత్యక్షంగా చవిచూసిన ధనిక దేశాలు వాటి తవ్వకాల నుంచి క్రమంగా తప్పుకుంటున్నాయి. అగ్రరాజ్యం అమెరికా కూడా 1982 తర్వాత ఈ తవ్వకాలను దాదాపు నిలిపేసింది. తవ్వకాలకు వ్యతిరేకంగా ఆ దేశంలో పెద్దఎత్తున ఉద్యమాలూ సాగాయి. ఈ నేపథ్యంలో ధనిక దేశాలు యురేనియంతో నడుస్తున్న అణువిద్యుత్ కేంద్రాలను మూసేశాయి. అభివృాఎద్ధి చెందుతున్న దేశాల్లో దాని వినియోగం పెంచడం ద్వారా తమ అవసరాలు తీర్చుకోవాలని భావిస్తున్నారు. బహుళజాతి సంస్థలు, బడాకార్పొరేట్ల సేవలో తరిస్తున్న మన పాలకులు అందుకు జీ హుజూర్ అంటున్నారు. మన ప్రజలను బలిపశువులను చేసి మరీ దేశ ప్రయోజనాలు తాకట్టు పెడుతున్నారు. ఇందులో మోడీ ముందున్నారు. ఆ విధానాల దుష్ఫలితాలు మనం అనుభవిస్తూనే ఉన్నాం. కేంద్రం నియంత పాలనకు బోలెడు సాక్ష్యాలు మన కండ్లముందే ఉన్నాయి. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు చేసిన తీరు దేశ ప్రజలకు తెలుసు. ప్రజాభీష్టం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామని చెబుతూనే వేలాదిమంది సాయుధులతో ప్రజా తిరుగుబాట్లను అణిచింది. ప్రజాస్వామ్య దేశంలో సైనికపాలన సాగిస్తున్నది. ఈ ఉదంతాలు దేన్ని తెలియజేస్తున్నాయి?

రేవు నల్లమల కేంద్రంగా సాగుతున్న యురేనియం తవ్వకాల కోసమూ ఈ చర్యలకు పోదని అనుకోలేం. కాబట్టి ప్రజలూ ప్రభుత్వం అప్రమత్తం కావాలి. ఇన్నాళ్లూ బీజేపీతో ఏ బంధం కొనసాగినా ఈ విపత్కర స్థితిలో మాత్రం తమను గెలిపించిన ప్రజలు, రాష్ట్ర ప్రయోజనాలే ప్రాధాన్యం కావాలి. కేవలం ప్రకటనలతో కేంద్రం లొంగదు. ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన అన్ని అనుమతులూ రద్దు చేయాలి. వెంటనే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి. సమస్య కేవలం చెంచులదో, నల్లమలవాసులదో మాత్రమే కాదు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని 9కోట్ల మంది ప్రజల జీవన్మరణ సమస్య. రాష్ట్రం కేంద్ర సర్కారును ప్రత్యక్షంగా ఢకోనాలి. సుప్రీంకోర్టు తీర్పుతో 2013లో ఒడిస్సాలో 'వేదాంత' చేపట్టిన బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమానికి అక్కడి సర్కారు దిగొచ్చింది. స్వయంగా ప్రజాభిప్రాయసేకరణ జరిపింది. ఇందుకు కేసీఆర్ ప్రభుత్వమూ స్వయంగా వూనుకోవాలి. తన మాటకు కట్టుబడాలి. ఏ అనుమానాలకూ తావీయకుండా నిజాయితీ చాటుకోవాలి. అంతిమంగా ప్రజా ఉద్యమాలే పరిష్కారం. వేలాది హెక్టార్ల అడవుల్ని నిర్మూలించడం క్షంతవ్యం కాదు. ఎందుకంటే జీవవైవిధ్యం సమతుల్యం మీదనే మానవుని జీవనం ఆధారపడి ఉంది. ఉత్తరాఖండ్‌లో ఉవ్వెత్తున వచ్చిన వరదలకు, అక్కడ కొండల మీద నిర్మించిన ప్రాజెక్టులే కారణమని పర్యావరణవేత్తలు తేల్చిచెప్పారు.

మానవుని అవసరాలకు అనుగుణంగా అడవుల్ని ఉపయోగించుకోడంలో తప్పులేదు. అడవుల్లోని జీవ వైవిధ్యానికి, పచ్చదనానికి భంగం కలగకుండా వాటిని వినియోగించుకునే విధివిధానాల్ని అనుసరించాలి. దీనికి భిన్నంగా అడవుల్ని నేలమట్టం చేయడం దుర్మార్గం. ఇది కూర్చున్న చెట్టు కొమ్మను తానే నరుక్కోవడం వంటి ఆత్మహత్యాసదృాఎశ్యమైన చర్య.

ఈ సత్యం అందరికీ తెలుసు. అయినా లక్షల హెక్టార్ల అడవుల నిర్మూలనకు ప్రభుత్వాలు అనుమతించడం వైచిత్రి. కలపదొంగల వల్ల, జంతువుల్ని వేటాడేవారి వల్ల జరిగే నష్టం చాలా చిన్నది. వీరితో పో లిస్తే అడవి ఉనికిని దెబ్బతీసే ప్రభుత్వ విధానాలు అడవులకీ, వాటిని అంటిపెట్టుకొని ఉన్న జనాలకీ తీవ్రమైన శరాఘాతం. ఒకవైపు అటవీభూభాగ విస్తీర్ణం తగ్గిపోతుంటే మరోవైపు ఈ విస్తీర్ణం పెరుగుతున్నట్టుగా ప్రభుత్వం చెబుతున్నది. ఇది అంకెల గారడీ. ఒకప్పుడు మన దేశంలో 30శాతానికి పైగా అడవులు విస్తరించి ఉండేవి. ఇవుడు దేశ భూభాగంలో అటవీ విస్తీర్ణం 21.34శాతం మాత్రమే. దట్టమైన అరణ్యాల జోలికి అసలు వెళ్ళకూడదని అంతర్జాతీయంగా పర్యావరణవేత్తలు పదేపదే చెబుతున్నారు. కానీ మన దేశంలో భారీ డ్యాంల కోసం, రక్షణ విభాగం, జలవిద్యుత్ ప్రాజెక్టులు, గనుల నిర్మాణం కోసం దట్టమైన అరణ్యాల్ని సైతం నిర్మూలిస్తున్నారు. దీని ప్రభావం దీర్ఘకాలికం. జీవవైవిధ్యం దెబ్బతినడమే కాక అకాల వర్షాలు, తుఫాన్లు, వరదలు, భూకంపాలు తలెత్తడానికి దారితీస్తుంది.

అభివృాఎద్ధి జరగాలంటే అడవులు అంతరించక తప్పదనే వాదన ముందుకు తెస్తున్నారు. అభివృాఎద్ధి ఎవరికోసం, ఎందుకోసమనే ప్రశ్నలకు సరయిన జవాబు ఉండదు. దేశీయ పెట్టుబడిదారులకోసం, బహుళజాతి కంపెనీల కోసం అడవుల్ని నిర్మూలించడాన్ని భవిష్యత్ తరాలు క్షమించవు. అడవుల్ని నరికివేసే క్రమాన ఎన్ని చెట్లను కోల్పోతారో, అన్ని చెట్లను ప్రత్యామ్నాయంగా మరోచోట పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రకారం కృాఎత్రిమంగా మొక్కల పెంపకం కార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ అరణ్యమంటే కేవలం చెట్లు కాదు, పక్షులు, జంతువులు, నేల, అక్కడ నివసించే మానవులు... ఇంకా అపారమైన జీవవైవిధ్యం. వాటిని మరోచోట వున:ప్రతిష్టించడం సాధ్యం కాదు. యురేనియం కోసం నల్లమలని నాశనం చేస్తే మరోచోట దానిని అంతే సహజసిద్ధంగా నిర్మించగలరా?

# మిషన్ పరివర్తన యువతేజం కబడ్డీ పోటీలు ప్రారంభించిన ఎస్ఐ



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా కబడ్డీ పోటీలను ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి మర్రిగూడ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ఏర్పాటు చేసిన క్రీడల ద్వారా యువతకు పోలీసులకు మధ్య స్నేహభావం ఫ్రెండ్లీ పోలీసింగ్ పెరుగుతుందని అన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా మద్యపానం ధూమపానానికి దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును సరైన సక్రమమైన మార్గంలో వెళ్లేలా ప్రణాళిక చేసుకోవాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఆటలో గెలుపు ఓటములు సహజమని ఎస్ఐ కృష్ణారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. 10 టీములు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్‌కు యరగండ్లపల్లి, ఖుదాబక్షపల్లి గ్రామాలు ఎంపికైనట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు కళా శ్రీనివాస్, మాస బాలరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకలలో పాల్గొన్న రమావత్ రవీంద్ర కుమార్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజకవర్గంలో జరిగిన పలు వివాహ వేడుకలలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పడకంటి రాజు దంపతులు, వారి బంధువులు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు జోగయ్య గౌడ్, మల్లోజు జగన్, బాధపెల్లి. నిరంజన్ గౌడ్, మోగతాల దుర్గయ్య గౌడ్, కాశగోని యాదయ్య, గోట్టేటి పర్వతాలు, ఛానల్ రిపోర్టర్ శంకర్, ఈరేటి. శేఖర్, వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

# మండల సమగ్ర అభివృద్ధికై పోరాడుదాం

## ఐఎఫ్‌టీయు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య




నూతనకల్, మేజర్‌న్యూస్ : ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా మండల అభివృద్ధికి తోడ్పడతాయని మండల ప్రజలు ఎంత ఆశించినా గానీ ఫలితాలు మాత్రం నిరాశే మిగిల్చాయని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డిమాండ్ కర పత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. వివిధ రాజకీయ పార్టీలు అభివృద్ధి గురించి గొప్పలు చెప్పారే తప్ప ఆచరణలో ఒక్క అడుగు ముందుకు వేయడం లేదన్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని ప్రభుత్వాలను ఎద్దేవా చేశారు. ఇతర మండలాలతో పోల్చుకుంటే నూతనకల్ మండలం అభివృద్ధిలో చాలా వెనుకబడిందన్నారు. గత ప్రభుత్వంలో మండల అభివృద్ధి జరగలేదని మండల ప్రజలు అధిక మొత్తంలో కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తే అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినా కానీ మండల ప్రజల సమస్యలు అదేవిధంగా ఉన్నాయన్నారు. మండలంలో జన్నారెడ్డి ప్రతాపరెడ్డి వారసుల భూములకు సుమారు 1680 ఎకరాలు భూములను పేద ప్రజలకు పట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సారెస్పీ కాలువలను మెరుగు పరిచి మండల చివరి ఆయకట్ట వరకు నీరందించాలన్నారు. మండల కేంద్రంలో ఇంటర్ కళాశాల, గురుకుల, మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. మండల కేంద్రంలో డ్రైనేజీ కాలువలు, స్ట్రీట్ లైట్లు వేయాలని, గ్రంథాలయంకు సొంత బిల్డింగ్ నిర్మించాలని, అదేవిధంగా నిత్యం రద్దీగా ఉండే రోడ్డుపైన బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని అన్నారు. మండల రైతాంగ చిరకాల కోరిక మినీ మార్కెట్ యార్డును ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో భూమిలేని పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, అడ్డగోలుగా జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా, బొగ్గు బట్టీల వ్యాపారాన్ని అరికట్టాలని, యువత మద్యానికి బానిసై మత్తుపదార్థాలకు బానిసై చెడిపోతున్నారని వాటిని కూడా నివారించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు సుంకిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు దగ్గుల మల్లయ్య, గడ్డం శీను, బోలగాని ఉప్పలయ్య, ఉప్పల మణికుమార్, పులుసు క్రాంతి కుమార్, చీమల నరేష్, మున్న మధు, ముప్పాని మధు, పంతం రామచంద్రు, పులుసు మహేష్, కూసు పరమేష్, ప్రశాంత్, ఎల్లేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి నిరుపేదలకు ఓ వరం

## ఓబిసి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : సీఎం సహాయ నిధి నిరుపేదలకు ఓ వరం లాంటిదని ఓబిసి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్ అన్నారు. మండలంలోని ఇప్పర్తి గ్రామానికి చెందిన పాసు కేతమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.43,500 /సిఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం లబ్ధిదారునికి ఆందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు బొజ్జ మల్లయ్య, ఆవుల శ్రీనివాస్ యాదవ్, చీమల రాజు యాదవ్, మద్దిచంద్రారెడ్డి, మేకల శ్రీనివాస్, మేకల యాదగిరి, మద్ది మోహన్ రెడ్డి, పాసు లింగయ్య, దేవర మల్లేష్, చీమల లింగయ్య, బూడిద వెంకన్న, ధోటి రామచంద్రయ్య, దేవర అనిల్, ఆడేపు అనిల్, రేవల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# 30ఏళ్ళ మాదిగల పోరాటం ఫలించింది ఎమ్మెల్యే మందుల సామేల్

## వర్గీకరణ, కులగణన చేసి దైర్యశాలి సియం రేవంత్ రెడ్డి

## తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు,

## వర్గీకరణ, కులగణన కాంగ్రెస్ ఘణత

## బిఆర్ఎస్ మాదిగల వ్యతిరేక పార్టి



తిరుమలగిరి మేజర్ న్యూస్:- తెలంగాణ రాష్ట్రంలొ ఏబిసిడి వర్గీకరణ ,కులగణన చేసిన దైర్యశాలి ,అభినయ అంబెద్కర్ సియం రేవంత్ రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆన్నారు. శుక్రవారం తిరుమలగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలొ ఆయ మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలొ ఏ సియం సాహసం చేసిన గొప్ప మానవతావాది,మాట తప్పని మడమతిప్పని సియం రెవంత్‌రెడ్డి ఆని కొనియాడారు. మాదిగలు 30ఏళ్ళు గా ఎదురుచూస్తున్న ఏబిసిడి వర్గీకరణ ను చేసి మాదిగల జీవితాల్లొ వెలుగులు నింపిన అబినయ అంబెద్కర్ సియం రేవంత్‌రెడ్డి అని అన్నారు. రిజర్వేషన్ల కోసం అలుపెరుగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ కృషి ఫలించిందని అన్నారు. మాదిగల హక్కుల కోసం ఎమ్మార్పిస్ మందకృష్ణ మాదిగ ఎన్నో పోరాటాలు చేసి ఉద్యమస్పూర్తి గా నిలిచాడని అన్నారు. కాంగ్రెస్ పార్టిఎన్నికల్లొ ఇచ్చిన మాట ప్రకారం సియం రేవంత్ రెడ్డి ఏబిసిడి వర్గీకరణ చేశారని అన్నారు. వర్గీకరణ న్యాయ పోరాటమని చెప్పి సియం రేవంత్‌రెడ్డి మంత్రి దామెదర్ రాజనర్సింహ ,ఎమ్మెల్యేలు మందుల సామేల్,వీరేశం,సత్యతనారయణ,లక్ష్మణ్ లను డిల్లి కి పంపి రాష్ట్ర ప్రభుత్వం నిధులతో సుప్రింకోర్టులో సినియర్ అడ్వకేట్‌లతో వర్గీకరణ అనుకూలంగా వాదనలు విపించాలని సూచించారని తెలిపారు. సుప్రింకోర్టు ఆగస్టు 01వతారికున వర్గీకరణ కు అనుకూలంగా తీర్పు ఇచ్చిన వెంటనే అసెంబ్లీలో సియం రెవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చేస్తాం అని ప్రకటించారని అన్నారు. ప్రకటించిన 10 రోజుల్లో మంత్రవర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని చైర్మన్‌గా,దామెదర్ రాజన్సింహ్మా వైస్ చైర్మెన్ గా,పొన్న ప్రభాకర్,సీతక్క,శ్రీదర్‌బాబులతో కమిటిని నియమించారు. అంతేకాకుండా రిటైర్డ్ జడ్జీ శమీమ్‌ఆక్తర్‌తో ఏకసభ్య కమీషన్‌ను ఏర్పాటు చేశారు. 6నెలలుగా శ్రమించి కమీషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం కాబినెట్ ఆమెదం పొంది ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నిర్వహించి వర్గీకరణ,కులగణన బిల్లులను అమెదించారని అన్నారు. ఈ వర్గీకరణ,కులగణన బిల్లులపై అసెంబ్లీ లొ మాట్లాడి అమెదించడంలో నాపాత్ర ఉన్నందుకు నాజన్మ ధన్యమైందని ధీమా వ్యక్తం చేశారు. వర్గీకరణ జరిగినందుకు తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు సంబారలు జరుపుకో వాలని సూచించారు. ఇక ఇంతటితో వర్గీకరణ పోరాటం ముగిసిందని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కులగణన చేస్తాం అని చెప్పిన మాటప్రకారం బిసీలకు 56శాతం ఉన్నారని తేలిందని ఆన్నారు. 30లక్షల మంది సర్వేలొ పాల్గొనలేదని అందులో బీసీలు కూడా ఉంటారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లొ 42 శాతం బీసీలకు సీట్లు కేటయింపు ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టి మాట ఇస్తే ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటున్నదని వర్గీకరణ,కులగణన తో నిరూపితమైందని అన్నారు. బిఆర్ఎస్ పార్టి మాదిగల వ్యతిరేక పార్టి అని మరో సారి నిరూపితమైందని ఆరోపించారు. కులగణన,వర్గీకరణ చర్చలొ ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీకి రాకపోవడమే కాక వచ్చిన వారు చర్చలొ పాల్గొనకుండా వాకౌట్ చేసి పోవడంతో బిఆర్ఎస్ పార్టి నిజ స్వరూపం బయటపడిందని ఆన్నారు. ఇప్పటికైన బిసిలు,మాదిగలు, బిఆర్ఎస్ పార్టిని నమ్మవద్దని తెలిపారు. ఈకార్యక్రమంలొ మండల పార్టి అధ్యక్షులు నరేష్, నాయకులు పరమేష్, సైదులు,కందుకూరి లక్ష్మయ్య,నర్సింహరెడ్డి,జనార్దన్, జుమ్మిలాల్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.